## కళల మజిలీ.. మాజులీ



అస్సాంలో అందమైన ద్వీపం మాజులీ. తరచూ ఉగ్రరూపం దాల్చే బ్రహ్మపుత్ర నది చుట్టూ ముట్టడించినా.. ముచ్చటగొలుపుతుందీ ప్రాంతం. ఈ సుందర దీవిలో నాలుగైదు గ్రామాలుంటాయి. రెండు లక్షల జనాభా. వ్యవసాయం, చేనేత, చేపలు పట్టడం ఇక్కడివారి వృత్తి. కళల లోకంలో విహరించడం వీళ్ల ప్రవృత్తి. అస్సామీ భాషలో అందమైన పదాలు పాడుతూ.. ఆహ్లాదకరమైన నృత్యాలు చేస్తుంటారు. ఇక పౌరాణిక నాటకాలకు మాజులీని మించిన మజిలీ లేదు. పురాణ పాత్రల మాస్కులు తయారుచేసి, వాటిని ముఖాలకు ధరించి.. కళా రూపకాలను ప్రదర్శిస్తుంటారు. అష్టాదశ పురాణాల్లోని అపురూప ఘట్టాలను దృశ్యకావ్యంగా ఆవిష్కరించి పర్యాటకులను కట్టిపడేస్తారు.

